


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | సోమవారం | నవంబర్ 06.2023 | www.navatelangana.com

హామీల అమలేది?

- నిరుద్యోగులను మరిచిన కేసీఆర్
- నిరుద్యోగ భృతి ఉద్యోగాల పార్టీపై నోరు మెదపని పార్టీలు
- రుణమాఫీ పై స్పష్టత కరువు
- కొత్త సీసాలో పాత సారా అన్నట్టుగా సంక్షేమ పథకాలు
- నేడు గద్వాలకు సీఎం కేసీఆర్ రాక



కొత్త సీసాలో బాటసారి అన్నట్టుగా అధికార పార్టీ మేనిఫెస్టో కనిపిస్తుంది.పాత పథకాలను మెరుగుపరిచి కొనసాగిస్తామని చెప్పారు.తప్ప నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు జీవన భృతిపై స్పష్టమైన ప్రకటన చేయలేదు. నిరుద్యోగులకు మతి దళితులకు సాగుభూమి రెండు పడకల గదుల నిర్మాణం విషయంలో ఉపన్యాసాలలో ఉన్న ప్రకారం మేనిఫెస్టోలో లేకపోవడం పాలమూరు పేదలను మరోసారి మోసం చేయడమే. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో సవరించి నిరుద్యోగులు దళిత గిరిజనులకు సాగుభూమి విషయంలో ప్రకటన చేయాలని విద్యార్థి యువజన సంఘాలు పలు పార్టీలు కోరుతున్నాయి.సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ.3 వేల గౌరవ వేతనం ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేశారు.2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సైతం నిరుద్యోగులకు భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి ఐదేళ్లు కావస్తున్న నిరుద్యోగభృతి ఇవ్వడం లేదు. దివ్యాంగులు పెన్షన్లు రూ. 6 వేలకు పెంచుతున్నామన్నారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదు. గతంలో నాలుగు వేలు ఇచ్చేవారు. ఇప్పుడు ఏడాదికి 500 పెంచుతామని చెప్పడం వృద్ధులకు కొసమెరుపు.



నవతెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వివరాలు మధ్య పేజీలో..

అవుట్ ఆఫ్ కవరేజ్ ఏరియా వ్యక్తులు మనకెందుకు

ఏనుగొండలో ఎన్నికల ప్రచారంలో మంత్రి వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రస్తుతం మహబూబ్ నగర్ లో పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి ఎన్నికల తర్వాత ఫోన్ చేస్తే... మీరు డయల్ చేసిన వ్యక్తి అందుబాటులో లేరు, మీరు ప్రయత్నిస్తున్న వ్యక్తి కవరేజ్ ఏరియాలో లేరని వస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్, బీజేపి అభ్యర్థులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉన్న వారు కాదన్నారు. జిల్లా కేంద్రంలోని వార్డు నెం.2 పరిధిలోని ఏనుగొండలోనిఅంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెండున్నరేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసి ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి చేసిందేమీ లేదని మంత్రి విమర్శించారు. కనీసం తన ఇంటి ముందు డ్రైనేజీ పనులు కూడా చేయించ లేకపోయిన అసమర్థుడని అన్నారు. పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు ఏమాత్రం పట్టించుకోని వ్యక్తి ఇప్పుడు పదేళ్ల తర్వాత ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడిగేందుకు వచ్చాడని ప్రజలు విమర్శిస్తు న్నారని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల ఏనుగొండకు ఎంతో ప్రయోజనం కలిగిందని, అభివృద్ధికి అవకాశం ఏర్పడిందని మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం అందించామన్నారు. ఇండ్లను కేటాయించామని తెలిపారు. అప్పన్నపల్లి ఆర్వోబి పదేళ్లుగా పెండింగ్ లో ఉండగా తాను ఎమ్మెల్యే అయిన వెంటనే వెంటపడి పూర్తి చేయించామన్నారు.రెండో ఆర్ఓబిని కేవలం ఏడాది వ్యవధిలో అద్భుతంగా నిర్మించడంతోపాటు సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేసామన్నారు. అభివృద్ధి కావాలంటే బీ ఆర్ ఎస్ పార్టీకి ఓటెయ్యాలన్నారు.మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, డీసీసీబీ ఇంచార్జి చైర్మన్ కే వెంకటయ్య, జిల్లా గొర్రె కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, కౌన్సిలర్ వనజ, తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛాయుత ఎన్నికలకు అందరూ సహకరించాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్
- క్రిమినల్ కేసుల వివరాలు ఇవ్వాలి

నవ తెలంగాణ - కందనూలు

జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకుల సహకరించాలని కలెక్టర్ ఉదయ్ కుమార్ కోరారు. సమీకృత కలెక్టరేట్‌లో వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. నామినేషన్ల ప్రక్రియ, ఎన్ని కల నిర్వహణ, ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఖర్చుల రిజిస్టర్‌ల నిర్వహణపై అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ 3న నోటిఫికేషన్ ప్రకటనతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమై, 10న ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లను నవంబర్ 10వ తేదీ సాయంత్రం 3 గంటల్లోగా వేయాలని సూచించారు. 13న నామినేషన్ల పరిశీలన,15న ఉపసంహరణ ఉంటుందని వివ రించారు. నాగర్ కర్నూల్ ఆర్డీవో ఆఫీస్‌లో నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గం,



అచ్చంపేట ఆర్డిఓ ఆఫీస్‌లో అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం, కొల్లాపూర్ ఆర్డీవో ఆఫీసులో కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన నామినేషన్లు స్వీకరణ కొనసా గుతుందన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు అభ్యర్థులు తమ నామినేషన్లను హెల్ప్‌డెస్క్‌లో చెక్ చేయించు కోవాలని సూచి ంచారు. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్లు దాఖలు చేయొచ్చని తెలిపారు. క్రిమినల్ కేసుల వివరాలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో 3 సార్లు పబ్లిష్ చేయాలని తెలిపారు.ఎన్నికల కమిషన్ విడుదల చేసిన గెజిట్ ప్రకారం ఆరు జాతీయ పార్టీలు ఆయా పార్టీలకు సింబల్ కేటాయించడం జరిగిందన్నారు.నూతన ఓటర్లుగా ఫారం 6 ద్వారా నమోదు చేసుకున్న కొన్ని దరఖాస్తుల్లో అభ్యంతరాలు ఉన్నట్లు సంబంధిత ఆర్వోలు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఓటర్ల జాబితాలో అర్హులుగా ప్రకటించడం జరుగుతుందన్నారు.కొల్లాపూర్ నియోజక వర్గంలో ఒకే వ్యక్తి అనేకమంది పేర్లను ఓట్లు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వచ్చిన ఫిర్యాదు పై కేసు బుక్ చేయడం జరిగిందని తెలిపారు.సార్లాపూర్, మేడి మల్కాల, అప్పాపుర్, వటవర్లపల్లి, మన్ననూరు తదితర పెంటల్లు పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేలా వసతులను పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. ప్రచారానికి వినియోగించే వాహనాలను తప్పనిసరిగా అనుమతి ఉండాలన్నారు. జిల్లాలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని కోరారు.జిల్లాలో ఎన్నికల పరిశీలకులు ఎన్నికల ప్రక్రియను ప్రేవేక్షిస్తున్నారని తెలిఏారు. ఈ సమావేశంలో ఎన్నికల డిటి రఘు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఐ(ఎం), వైఎస్సార్టిపి, టిడిపి పార్టీల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

ఎన్నికల నిబంధనల ఉల్లంఘన పై వచ్చే

ఫిర్యాదులను నమోదు చేయాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

సాధారణ ఎన్నికల నిబంధనల ఉల్లంఘన పై వచ్చే ఫిర్యాదులు నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కోయశ్రీహర్ష తెలిపారు. ఆదివారం నారాయణపేట లోని కంట్రోల్ రూమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజిస్టర్లు పరిశీలించి సివిజల్, 1950 వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఎఫ్ఎస్‌టి వెహికల్స్ జిపిఎస్ ఫ్లైయింగ్ స్క్వాడ్ వెహికల్ కీ ఉన్న , పిటిజెడ్ కెమెరా ద్వారా వెహికిల్ మానిటరింగ్ సిస్టంను తనిఖీ



చేశారు.సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. వచ్చే ఫిర్యాదులను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్‌డిసి.రాజేందర్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

9న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల సర్వసభ్య సమావేశం ఈనెల 9న ఉదయం 11 గంటలకు మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల అధ్యక్షురాలు కమల అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో కృష్ణారావు తెలిపారు.ఈ సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు అధికారులు గ్రామ కార్యదర్శి సమయపాలన పాటించి హాజరు కావలసిందిగా కోరారు.

99 శాతం ఉన్న బహుజనలకే పట్టం కట్టాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు బీఎస్పీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చిన్న రాములు ముదిరాజ్ మాట్లాడుతూ 99 శాతం ఉన్న బహుజనలకే పట్టం కట్టాలని ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దం మహేష్ జిల్లా కార్యదర్శి బహుజన రమేష్ బీవీఎఫ్ జిల్లా కో కన్వీనర్ సుభాష్ మండల అధ్యక్షులు దండు రాజు మండల ఉపాధ్యక్షుడు బండలయ్య మండల ప్రధాన కార్యదర్శి గజరాజు మండల కార్యదర్శి యత్తం కురుమయ్య గంధం శివ కేశపాక గౌతమ్ చింతకుంట మహేష్ గోవిందు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెగా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

ననవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి పట్టణానికి చెందిన పలువురు మెగా రెడ్డి సమక్షంలో ఐదు వార్డు కాలనీకి చెందిన వారు కాంగ్రెస్ యువనేత మేఘారెడ్డి సమక్షంలో 340 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారిని కండువా కప్పి సాధారణంగా కాంగ్రెస్లోకి ఆహ్వానించారు చేరినటువంటి వారు మాట్లాడుతూ మెగా రెడ్డి అందరితో సఖ్యతగా ఉండి ప్రజల బాగోగులను అడిగి తెలుసుకుని కార్యకర్తలకు వెన్నంటూ ఉండటం చూసి మేము ఆకర్షితులమై వచ్చామని వారు తెలిపారు.


ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ - వీపనగండ్ల

తూముకుంట గ్రామానికి బోరెల్లి ఈశ్వరయ్య పక్షవాతానికి గురి కావడం జరిగింది. వైద్య ఖర్చుల నిమిత్తం కోసం గ్రామానికి చెందిన సంఘ సేవకులు వావిలాల మదన్మోహన్రావు, పంపిన పదివేల రూపాయలను కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నపాగ మౌలాలి , చిన్న రాంబాబు పలుస రామన్ గౌడ్, పెద్ద రాంబాబు, సుధాకర్, బి చ్చయ్య అందజేశారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం : ఎంపీపీ

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిపించుకోవాలని సోనియమ్మకు కానుకగా ఇవ్వాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని జొన్నల బౌడ గ్రామంలో శనివారం టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సమక్షంలో పుట్టపాగ వసంత్, ఆడం రమేష్ లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తో పాటు , బిజెపి పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తల మోసపూరిత మాయమాటల నమ్మి గత తొమ్మిది సంవత్సరాలుగా నిరుపేదలు నిరుపేదలు గానే, ధనవంతులు మరింత ధనవంతుడుగా మారారి తప్ప బీదలకు మేలు జరిగింది ఏమీ లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాములోనే లోనే, పేదలకు ఇండ్ల పంపిణీ, రైతులకు పంట నష్టం, భూమి లేని వారికి భూమి పంచడం. బ్యాంకులను జాతీయ పరం చేయడం. వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలి కృష్ణయ్య, పెద్దకొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఆదెర్ల వెంకటేశ్వర్ రెడ్డి, పెద్దకొత్తపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ దండు నర్సింహా, జొన్నలబొగుడ గ్రామ మాజీ సర్పంచ్ జరుపటి కురుమూర్తి, జొన్నలబొగుడ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గాలపై కార్మికులందరూ సమైక్యంగా తిరగబడ...

నవ తెలంగాణ-మహబూబ్ నగర్



కార్మిక వర్గ హక్కుల కోసం పాలకవర్గాలపై కార్మికులందరూ సమైక్యంగా తిరగబడాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికులకు నవంబర్ 4 ,5 తేదీల్లో రాజకీయ శిక్షణా తరగతులు సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. దీప్లా నాయక్ అధ్యక్షతన 4వ తేదీన జిల్లా వర్క్ షాపు నిర్వహించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరాం జనేయులు, సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి మాట్లా డుతూ కార్మిక వర్గం శ్రమ దోపిడి గురవు తుందన్నారు. కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల వేధింపులు పెరిగి పని భారం పెరిగి కనీస వేతనా... తెలిపారు. ...దన్నారు. వీ... పాలకవర్గాల... ఆయన పిలు... విజయవర్ధన్... చంద్రకాంత్,... బేగం, నారా... కురుమూర్తి,... రాఘవేందర్,... తదితర నాయ...

డ్రామా ఆర్టిస్టుల మాటలు నమ్మొద్దు

- నవంబర్ 30 న అక్రమ దౌర్జన్య పాలనకు చమర గీతం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వార్
- శ్రీనివాస్ రెడ్డి గెలుపుకు ఐక్యంగా పనిచేస్తాం
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ఎలక్షన్లలో వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీలు మారుతున్న డ్రామా ఆర్టిస్టుల మాటలు నియోజకవర్గ ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నాతో పాటు ఎన్. పి. వెంకటేష్, సంజీవ్ ముదిరాజ్, బెక్కరి అనిత దరఖాస్తు చేసుకొని చివర వరకు ప్రయత్నం చేశామని తెలిపారు. పార్టీ అధిష్టానం శ్రీనివాస్ రెడ్డికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇక్కడికి రావడంలో ఖమ్మం జిల్లా బట్టి విక్రమార్కకు మద్దతుగా ప్రచారం చేయడం వలన కొంత ఆలస్యమైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా టిఆర్ఎస్ అక్రమ దౌర్జన్య అరాచక పాలన ఓడించేందుకు పార్టీలకు అతీతంగా ఉద్యోగ కార్మిక ప్రజా సంఘాలు జేఏసీగా ఏర్పడి పోరాడుతున్నాయని తెలిపారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ గత పది సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ నాయకులే టార్గెట్టుగా అక్రమ కేసులు బెది రింపులు దౌర్జన్యాలు చేస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేశారని తెలిపారు. ఈ పాలను అంతం అందించేందుకు నవంబర్ 30వ తేదీ ఎప్పుడు వస్తాదో ఈ ప్రాంత ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తు న్నారని డిసెంబర్ 3 వ తేదీన ప్రజా ప్రభుత్వం అధి కారంలోకి రావడం ఖాయం అన్నారు. గుడ్ జాబ్ భూ స్వామ్య రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం మాదిరిగా ఈసారి ఎన్నికలు ప్రచారం జరుగుతుందని వారు అన్నారు. . సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం మేరకు టికెట్ తెచ్చుకున్న శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం అందరం ఐక్యంగా పనిచేసే మంత్రి అరాచక పాలనకు చమర గీతం పడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్.పి. వెంకటేష్, మాజీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనిత, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ సీనియర్ నాయకులు సత్తూరు చంద్రశేఖర్ గౌడ్ సాయిబాబా పాల్గొన్నారు.

బీఆర్ఎ...

రాజాపూర్ ...

తండా బదిలీ ... బీఆర్ఎస్ పార్టీ ... యువసేన నా... ప్రభుత్వం ప్రవే... అభివృద్ధి కార్య... కార్యక్రమంలో ... యువసేన అధ్య... బంగారి వెంక... నాయక్, చిరం... నర్సింహ, సురేష్...

బీఆర్ఎస్‌లో...

రాజాపూర్ ...

భారీ నష్టం వాటి... పథకాలకు ఆక... ప్రదాత లక్ష్మారెడ్డి... బిబినగర్ గ్రా... నాయకులు బీఆ... లక్ష్మారెడ్డి నూత... కప్పి పార్టీలోకి ఆ...

కారెక్కి...

నవతెలంగా...

జడ్చర్ల ని... ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి... చేరారు. కమ... ఎస్.కె.ముజీబ్ ... మహమూద్ ఖా... మేరాజ్,40 మ... అభివృద్ధిలో త... లక్ష్మారెడ్డి వెంట...

ఎన్నిసార్లు మోసపోదాం : యెన్నం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

టిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఎన్నిసార్లు మోస పోదామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం మున్సిపల్ పరిధిలోని బోయపల్లి 16 వ వార్డు, లో బోయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వందలాది మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డిలి గారు పాల్గొని ప్రసంగించారు. రేషన్ కార్డులు ఇచ్చి పేదోడి కడుపు నిండా బువ్వ పెట్టింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఏదైనా వ్యాపారం చేసుకొని బత కడానికి లోన్స్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. నేటి ప్రభుత్వం పేదోడి కడుపు మీద కొట్టి, ఉన్నోళ్ల కడుపు నింపుతుంది అని ఆయన మండిపడ్డారు. అంతే కాదు పచ్చని మహబూబ్‌నగర్ లో నేడు కొందరు చిచ్చు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, కర్నాటక రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మోయిన్ అలి, ఉమ్మడి జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకుడు ఎన్ పి వెంకటేష్,, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, మాజీ మార్కెట్ కమ్మిటి ఛైర్మెన్ అమరెందర్ రాజు, సెల్ అధ్యక్షుడు సాయి బాబా, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జె. చంద్రశేఖర్, బోయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యదర్శి అబ్దుల్ హక్, బోయపల్లి కాంగ్రెస్ నాయకులు దేవేందర్ నాయక్ ,తాహెర్ , బెక్కరి మధుసూదన్ రెడ్డి, పట్టణ ...

మాజీ మహి... యాదవ్, ... కార్యకర్తలు ...

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
సోమవారం నవంబర్ 06,2023 www.navatelangana.com

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



మరికల్/ధరూర్ : మరికల్, ధరూర్ మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు డపగడపకు తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ రాజేందర్ రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ కె గోవర్ధన్, బీఆర్ఎస్ నాయ కులు సుధాకర్ గౌడ్, రామన్ గౌడ్ , రాజమూరు కొండారెడ్డి, జీ. జగదీష్, రామ స్వామి, ఎంపీటీసీ సీమ గోపాల్, హనీమిరెడ్డి, సురటి శ్రీనివాసులు , గొల్ల రాజేష్, ధరూర్ మండల అధ్యక్షు విజయ్ కుమార్ మాజీ సర్పంచ్ జె. శ్రీనివాస్ దొంలన్న, నాయకులు రాజా రెడ్డిగారు, వెంకటేష్ కన్వీనర్ కుర్వ శ్రీనివాసులు ,డివై రామన్న , విక్రమ్ సింహ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కరెప్ప, జంగం రాజు, సత్యన్న ,గోవింద్, కుర్వ నాగరాజు, బోయ ఈశ్వర్,సత్యం ,డీవై ఏసురత్నం, డీ రాజు, జంగం రాజు ఆదాం, కరెన్న ,దరెప్ప తిక్కన్న, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- కుంభం శివకుమార్‌రెడ్డి • కాంగ్రెస్ పార్టీలో చేరిక



మరికల్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి 8 :30 గంటలకు మరికల్, గ్రామాలలో నారాయణపేట నియోజకవర్గం ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ యువక మండలి అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో 150మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కే.శివకుమార్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుంభం శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యెల్యే అభ్యర్థి పర్ణికారెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మరికల్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు, మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే, పేదలకు అభివృద్ధి చేకూరుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మండలకేంద్రంలో విద్య ,వైద్య, సాగునీరు, ఉద్యోగ, ఉపాధి, అవకాశాలు కల్పిస్తామని, అసైన్ భూములకు పట్టా పాసు పుస్తకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మండల పరిధి లోని అప్పంపల్లి, ఎలిగేండ్ల, మద్వార్, రాకొండ, పూసలపాడు, పెద్ద చింతకుంట, మరికల్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు వినితమ్మ ,ప్రభుశర్మ, సూర్య మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు బీ. వీరన్న, గొల్ల కృష్ణయ్య, జె మల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వార్డ్ మెంబర్ కే నాగరాజు, సూర్య ప్రకాష్, జి గోవర్ధన్, కృష్ణ మహేష్, పెంట మీది సత్తయ్య రఘు, పెంట మీది రాములు, హరీష్, మంగలి రఘు, కాంగ్రెస్ కార్యకర్తలు , మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను నమ్మొద్దు

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగెలి శ్రీనివాస్

ధన్వాడ : బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను నమ్మి మరోసారి మోసపోవద్దని నారాయణపేట నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగెలి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం ధన్వాడ మండలం కొండాపూర్, కిష్టాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ చూసినా పేదల జీవితాలు అత్యంత దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కి ఓటేసి ప్రజలకు కన్నీళ్లు, కష్టాలే మిగిలాయనీ ,పేదలకు ఇండ్లు, కనీస వసతులు కల్పించని పార్టీలను ఓడించాలన్నారు. డబ్బులు, మద్యం పంపిణీ చేసి గెలిచే ప్రయత్నం చేస్తున్న దోపిడీ పార్టీలను బొంద పెట్టి బీఎస్పీకి అధికారం కట్టబెట్టాలని, బహుజనుల జీవితాలుబాగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, బీఎస్పీ నాయకులు అశోక్, శ్రీకాంత్ ముదిరాజ్, కొండాపూర్ గ్రామ అధ్యక్షులు బాల్ రాజ్, సోషల్ మీడియా ఇంచార్జ్ రాజానందం,బీఎస్పీ నాయకులు వెంకటేష్, మోహన్, కురుమూర్తి, నాగరాజు, అనిల్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.



దేశానికే.. 'తెలంగాణ' ఆదర్శం

- ఆలయ కమిటీ చైర్మన్ కె. వెంకట్రామిరెడ్డి



ధరూర్ : దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శం అని పాగుంట ఆలయ కమిటీ చైర్మన్ కె. వెంకట్రామిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని నెట్టెంపాడ్, పాగుంట ఆలయ కమిటీ చైర్మన్ కె. వెంకట్రామిరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇల్లు తిరిగి ప్రజలకు వివరించారు.వాల్‌పోస్టర్లు కూడా అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇస్తున్న కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే ఉచిత కరెంటు పోతుందని సూచించారు.50 ఏళ్ల ఆ పార్టీకి అధి కారం ఇస్తే ప్రజలకు ఏమీ చేయలేదన్నారు. నాగర్‌దొడ్డి గ్రామంలో చైర్మన్ కె.వెంకట్రామి రెడ్డి ఆదేశాల మేరకు.. సర్పంచ్ హుసేనమ్మ నర్సిం హులు, బీ ఆర్ఎస్ కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోమవారం గద్వాలలో జరుగబోయే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసే ందుకు మహిళలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. మరోసారి సీఎంగా కేసీఆర్‌ని, గద్వాల ఎమ్మెల్యే గా బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు ధరూర్ మండలంలోని పార్టీ వైస్ ఎంపీపీ, జెడ్పీటీసీ, సింగిల్ విండో చైర్మన్, సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతంగా చేయాలని ధరూర్ మండల అధ్యక్షుడు డీఆర్. విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో నెట్టెంపాడు సర్పంచ్ ఫాతిమా బషీర్, ఉప సర్పంచ్ మహేశ్వరి గోవిందు, ఎంపీటీసీ తిప్పమ్మ, వార్డ్ మెంబర్లు, బీఆర్ఎస్ సీనియర్, జూనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు , అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ముమ్మరంగా కాంగ్రెస్ ప్రచారం

గట్టు : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని తారాపురం, జోగన్ గట్టు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరిత ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు పల్లె పల్లెనా ప్రజలు హారతి పట్టారు. గట్టు మండలంలోని తారపురం, జోగన్ గట్టు ప్రజలు స్వాగతం పలికారు. 50ఏండ్ల బంగ్లా రాజకీయలకు నలిగిన బహుజన బిడ్డలకు భరోసా రావడంతో మహిళలు, కాంగ్రెస్ అభిమానలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. అలాగే మండలంలోని మాచర్లలో కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ పథకాలను డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామిగౌడ్, మాజీ సర్పంచ్ జీ. వరలక్ష్మిలు కార్యకర్తలతో కలిసి ఇంటి ంటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బండ్ల లక్ష్మీదేవి, మధుసూదన్ బాబు, గట్టు కృష్ణమూర్తి, సత్యనారాయణ, శ్రీనాథ్, గట్టు గౌస్, మా భాషా, రమేష్ బజారన్న, మాచర్ల గోపాల్ తారపురం మహేష్, తిమ్మప్ప, ముసలన్న,బుడ్డన్న,తిక్కన, నరసింహులు, వెంకటేష్, మల్లేష్, మల్లాపురం మాజీ సర్పంచ్ గోవింద్, తిమ్మప్ప నాయుడు, ఉప సర్పంచ్ కంబయ్య, మాధవ్, బాబురెడ్డి, నసింహులు, మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్ రంగనాథ్, మాచర్ల ప్రకాష్, జీ. విరేష్, వై హనుమంత, గురుమన్ నర్సింహులు, గద్వాల నాగప్ప, గుడిసె సాబయ్య, సాకే ఏసన్న, ముక్కరయ్య, గుడిసె జయన్న బొడ్డు చిన్నన, సుందరాజు,జెంగిటి వెంక టన్న, సాకల తిక్కన, కుర్వ నర్సింహులు, కే, బతలయ్య, మాల విరేష్, మాల వెంకటేష్, దుల్లయ్య పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్‌లో చేరిక..

ధరూర్ : గద్వాల నియోజకవర్గం పట్టణంలోని 18వ వార్డ్ బీజేపీ మాజీ కౌన్సిలర్ సరళ జాన్ మక్బూల్ కాంగ్రెస్ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ గంజిపేట్ శంకరన్న, మధుసూదన్ బాబయ, కౌన్సిలర్ ఇషాక్,మాజీ కౌన్సిలర్లు తుమ్మల నరిసింహులు, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్, గంజిపేట్ తిమ్మన్న,కరాటే సత్యం, దినేష్, రాము,మజీద్, జహంగీర్, షాష,వెంకటస్వామి ఆచారి, సురేష్, నాగరాజు, తిమోతి, సి.వై అనిల్ పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ బిల్లు అమోదించాలి : ఎమ్మార్పీఎస్



గట్టు : పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు అమోదించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో డా బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాదిగల విశ్వరూప మహాసభ సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీక రణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. ఆది వారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బల్గెర ఏసన్న ఎమ్మార్పీఎస్, సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మండల కమిటీ ఛలో హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ విచ్చేస్తున్నారని , ఈ బహిరంగ సభకు మండలంలోని సీనియర్ నాయకులు అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు భారీఎత్తున హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణతోనే ఎస్సీ ఉప కులాలకు విద్యారాజకీయాలతో పాటు అన్ని రం గాల్లో అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్, జిల్లా సీనియర్ నాయకులు ముక్కెరన్న, చాగదోనే తిమ్మన్న, మాచర్ల నరసింహులు, ఇందువాసి గ్రామ అధ్యక్షుడు రాజ శేఖర్,గట్టు గ్రామ అధ్యక్షుడు మహేష్, భీమన్న,పాగుంట లింగపురం మోషన్న, ప్రవీణ్, రాజు, రాముడు, కరెంట్ చిన్న, సల్కా పురం నవీన్, పేతూరు, అమరేష్, సంఘటి రాజు, నరేంద్ర పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలకు పరామర్శ

మల్దకల్ : మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తిప్పన్న , రంగన్నలు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, వారి స్వగృహం చేరుకుని వారి పార్థివ దేహలకు పూలమాల వేసి నివాళులర్పించి అనం తరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యాన్ని నింపారు. ఎమ్మెల్యే తనయుడు గారి వెంట ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తుమ్ కృష్ణారెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, డీలర్ తిమ్మారెడ్డి, వెంకటేష్, గద్వాల తిమ్మప్ప, జాన్, మహేష్, పళ్ళెం తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



యువత ఎటువైపు..

రెండు పార్టీలకు యువత ఓటు కీలకం



నవతెలంగాణ- బాలానగర్

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న దృష్ట్యా యువత కొంతమంది టిఆర్ఎస్ పార్టీకి మక్కువ చూపుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డి యువతను ఆకర్షించుకునే విధంగా ఆయన ఆదేశాల అనుసారం మండల పార్టీ కార్యకర్తలు రెండు గ్రూపులుగా విడిపోయి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రచారం చేస్తున్నారు. జడ్పిటిసి ఒకవైపు వెళ్ళగాఎంపీపీ మరొకవైపు యువత అధ్యక్షుడు మరోవైపు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. తాండాలలోని ప్రజలను ఆకర్షించుకునే విధంగా ఓటు హక్కును అడుగుతున్నారు. వృద్ధులను వితంతువులను వికలాంగులను ఓటు పైన అవగాహన కల్పిస్తున్నారు. యువత ఎక్కువగా ఉండటంతో యువత కీలకం కనిపిస్తుంది యువకులను ఆకర్షించుకునే విధంగా టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినూత రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ వైపు యువత మార్పు..

ఈనెల 30న జరగబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా యువకులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపుతున్నారు. కొంతమంది యువకులు మార్పు కోరుతు నట్లు తెలుస్తుంది. జడ్చర్ల నియోజకవర్గంలోని బాలానగర్. రాజాపూర్. నవాబ్‌పేట. జడ్చర్ల,మిడ్జిల్. ,ఊరుకొండ మండలాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి సమక్షంలో యువత చేరుతుంది. టిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు చేయూత ఇవ్వనందున మార్పు కోరుతున్నట్లు తెలుస్తోంది. మాజీ చైర్మన్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు ఎన్నికలలో యువత ఓటు చాలా కీలకంగా మారుతుంది. ఈ అసెంబ్లీ ఎన్నికలు 30వ తేదీన జరుగుతున్న దృష్ట్యా హోటల్ రూమ్ అభివృద్ధి చేసే పార్టీకి ఓటు వేయాలని పార్టీ శ్రేణులు ఓటర్లకు కోరుతున్నారు.

నాతోనే పెట్టుకుంటారా..!?

- అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు
- కాంగ్రెస్లో చేరిన వారిని భయపెట్టి మళ్లీ బీఆర్ఎస్ లో చేర్చుకునేందుకే..
- రాత్రి పొద్దు పోయాక మీటింగ్ ఏమిటని ప్రశ్నించిన గ్రామస్తులపై ఆగ్రహం
- అరెస్టు చేయమంటూ పోలీసులకు హుకుం






నవతెలంగాణ -బల్మూరు

మిమ్మల్నిగ బొక్కల వద్ద విడిచిపెట్టను.. వదిలేదే లేదు.. నాతోనే పెట్టుకుంటారా అంటూ అచ్చంపేట ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు రెచ్చిపోయి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇందుకు సంబంధించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొండనాగుల గ్రామంలో మంగళవారం రాత్రి పదిన్నర గంటల సమయంలో గ్రామంలోని బాణాల వెళ్లే రోడ్డులో ఎస్సీ ఎస్టీ కాలనీ చౌరస్తాలో గువ్వల బాలరాజు ఎన్నికల ప్రచారం, కార్యకర్తల చేరికల కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలను బలవంతంగా బీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారని.. సోమవారం కాంగ్రెస్ అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిన వారిని మంగళవారం మళ్లీ బీఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారని, అక్కడున్న కాంగ్రెస్ కార్యకర్తలు వాదనకు దిగారు.ఇరు వర్గాల వారు దూషణకు దిగి తోపులాడుకున్నారని తెలిపారు. రాత్రి పదిన్నర గంటల సమయంలో ప్రచారానికి మీటింగులకు పర్మిషన్ ఉందా అని వాదించడంతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నన్నే ప్రశ్నిస్తారా అంటూ ఎమ్మెల్యే వారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. మిమ్మల్నిగ వదిలేది లేదు నీ సంగతి చూస్తా బొక్కల పడ్డ విడువను అంటూ..ఎస్సై మీరు వచ్చి వీళ్లను వ్యాను ఎక్కించండి అంటూ పోలీసులను పదేపదే ఆదేశించినట్లు తెలుస్తోంది.ఈ విషయమై బల్మూరు ఎస్సై శేఖర్ రెడ్డిని నవతెలంగాణ వివరణ కోరగా అవును రాత్రి అయినందుననే అక్కడ కొంత లొల్లి జరిగిందని వెంటనే ఎక్కడివారిని అక్కడ పంపించడం జరిగిందని తెలిపారు. ఇదిలా ఉండగా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మరోసారి వివాదాల్లోకి ఎక్కడం పట్ల ప్రతిపక్ష పార్టీల వారు ఇదే అదునుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు.

హామీల అమలేవి ?

(మొదటి పేజీ తరువాయి)



సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలకు రూ.3 వేల గౌరవ వేతనం ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటన చేశారు.2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో సైతం నిరుద్యోగులకు భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చి ఐదేళ్లు కావస్తున్న నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదు. దివ్యాంగులు పెన్షన్లు రూ. 6 వేలకు పెంచుతున్నామన్నారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదు. గతంలో నాలుగు వేలు ఇచ్చేవారు. ఇప్పుడు ఏడాదికి 500 పెంచుతామని చెప్పడం వద్ధులకు కొసమెరుపు.

ఆసరా పెన్షన్లు రూ.5 వేలకు పెంచి

రైతుబంధు కింద ఇస్తున్న రూ.10 వేల నగదు సాయాన్ని రూ.16 వేలకు పెంపు అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో రూ.12 వేలు.. ఆ తర్వాత క్రమంగా ఐదేళ్లలో పెంచుతామన్నారు. ఇక బీసీలకు



అమలు చేస్తున్న పథకాలు అలాగే కొనసాగిస్తామన్నారు. ఇప్పటివరకు బీసీలకు బీసీ బంధు కింద ప్రయోజనం చేకూరింది ఏమీ లేదు. రెండుసార్లు లబ్ధిదారులను ఎంపిక చేసి నియోజకవర్గానికి 50 మందికి మించి ఆర్థిక సహాయం అందజేయలేదు.దళితబంధు పథకం యథావిధిగా కొనసాగిస్తా మన్నారు. అచ్చంపేట నియోజకవర్గం చారగొండ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించారు. ఈ మండలంలో దళితుల సమగ్ర నివేదికను తయారుచేసి దళితుల ఆర్థిక సాయం అందజేశారు. మిగతా మండలాలలో దళిత బంధు గ్రామానికి 10 మందికి అయినా ఇవ్వలేదు. ఇప్పుడు ఎన్నికల అనంతరం మళ్లీ కొనసాగిస్తామని చెప్తున్నారు.నాలుగు సంవత్సరాలలో అమలు చేయని పథకాలను అమలు చేస్తామంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.గిరిజనేతరులకు కూడా పోడు భూములు ఇచ్చే అంశం పరిశీలిస్తాం అంటున్నారు. దశాబ్దాల నుంచి గిరిజనులు పోడు భూములను సాగు చేసుకుంటున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో 35 వేల ఎకరాలకు పైగా సాగు భూములు ఉన్నాయని తెలుస్తోంది. ఇప్పటివరకు రెండువేల ఎకరాల లోపు మాత్రమే పట్టాలిచ్చారు. మిగతా భూముల పట్టాల కోసం గిరిజన సంఘాలు ఆందోళన చేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో పోడు భూములకు పట్టాలిస్తామని చెబితే నమ్మశక్యంగా లేదు.

ఆరోగ్యశ్రీ పథకం రూ.15లక్షల పెంపు చేస్తామంటున్నారు. ఇదివరకు నిర్ణయించిన ఆరోగ్యశ్రీ పథకానికి కేటాయించిన విధులను విడుదల చేయలేదు. ప్రైవేట్ దవఖానాల్లో ఆరోగ్య శ్రీకింద సేవలందించిన సంస్థలకు నేటికీ పొట్లాది రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీంతో జర్నలిస్టులు నిరుపేద రైతులు కూలీలకు ఆరోగ్య శ్రీ సహాయం అంతంత మాత్రంగానే అందుతుంది. ఇప్పుడు కొత్తగా పెంచినా నిధులు విడుదల చేయకపోతే నిరుపేదల ఆరోగ్యాలు ఎలా చక్కబడతాయని పలువురు మేధావులు ప్రశ్నిస్తున్నారు.అర్హులైన వారందరికీ రూ. 400కే సిలిండర్, అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు కూడా రూ. 400కే సిలిండర్ ఇస్తామంటున్నారు. గతంలో గ్యాస్ ధరలు పెరిగితే వివిధ ప్రజా సంఘాలు పార్టీలు ఆందోళన చేస్తే... గ్యాస్ పెంచడం మా పరిధిలో లేదు కేంద్రాన్ని అడగాలని చెప్పారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 400కే గ్యాస్ ఇస్తామనడం అర్థం కావడం లేదన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం ఇవ్వడం సంతోషమే. పౌరసరఫరాల శాఖలో ఉన్న దళారి వ్యవస్థను నిర్మూలించి పటిష్టమైన వ్యవస్థను తీసుకువస్తే సన్న బియ్యం పంపిణీ పేదలకు ఉపయోగపడుతుంది.'కేసీఆర్ బీమా ప్రతి ఇంటిటి ధీమా' పేరుతో రూ. 5 లక్షల బీమా పథకం 93 లక్షల మందికి లబ్ధి హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు,ప్రభుత్వ ఉద్యోగుల ఓపీఎస్ డిమాండ్‌పై కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు.కేసీఆర్ బీమా కొత్తది. ఈ పథకం ద్వారా సాగు భూమిలేని రైతులకు. ఉపయోగ పడుతుంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. లంబాడీ తండాలు, గోండు గుడాలను పంచా యతీలను చేస్తామన్నారు. గతంలోనూ కొన్ని తండాలను గ్రామపంచాయతీలుగా చేశారు. గ్రామపంచాయతీలుగా చేసి బ్రాంతులేకుండా మౌలిక వసతులు ఏర్పాటు చేయకుండా పక్కాభవనాలు నిర్మించకుండా వదిలేశారు.దీంతో మారుమూల తండాలు వివక్షకు గురవుతున్నాయి.

ధరణి వల్ల చిక్కులు



అసైన్డ్ భూములు కలిగి ఉన్నవారికి భూ హక్కులు. ఇంటి స్థలం లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటున్నారు. అయితే ధరణి వ్యవస్థను తెచ్చి నిజమైన రైతులకు అన్యాయం జరిగింది. ధరణి రాకముందు పదికాల వ్యవసాయ భూమి ఉంటే ధరణి వచ్చిన తర్వాత ఎకరా మాత్రమే పడతాయి. మిగతా భూమి అంతా హోల్డులో పెట్టారు. ధరణిలో పేర్లు తప్పులు పడ్డప్పటికీ కొన్ని సర్వే నెంబర్లు మిస్ అయినప్పటికీ దానిని తిరిగి సక్రమంగా చేసే అవకాశాలు లేవు. అందుకే లోప భూ ఇష్టమైన ధరణి వ్యవస్థను ప్రక్షాళన చేసి సమస్యలు పరిష్కారం చేయాలని పలువురు బాధిత రైతులు కోరుతున్నారు.

దళితుల సాగుభూమిపై సీఎం ప్రకటన చేయాలి



నిరుద్యోగులకు భృతి ఇస్తామని 2018 ఎన్నికల్లో చెప్పారు. దళితులకు సాగుభూమి ఇస్తామని కూడా హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మాట తప్పకుండా గతంలో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు భృతి ప్రకటించాలి. ఇప్పుడు ఇస్తున్న హామీలో భాగంగా మైళ్ళకు జీవనభృతి ఇవ్వడం స్వాగతిస్తున్నా. గతంలో సాగు భూమిలేని దళిత కుటుంబాలకు భూమి ఇస్తామన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇస్తున్న హామీలను అమలు చేసి మహిళలను నిరుద్యోగులను రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాం.

ఏ వెంకటస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గద్వాల

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తియాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్
- రెయిన్ బో రంగోత్సవానికి విశేష స్పందన
- రెయిన్ బో ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మమత





నవ తెలంగాణ మహబూబ్ నగర్

రెయిన్ బో రంగోత్సవం 2023 కార్యక్రమానికి హాజరైన విద్యార్థుల డ్రాయింగ్ దృశ్యాలని చూస్తే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ఎంతో అద్భుతంగా ఉందని మహబూబ్ నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. ఆదివారం స్థానిక రెయిన్ బో ఉన్నత పాఠశాలలో రెయిన్ బో రంగోత్సవం 2023 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ డ్రాయింగ్ పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. విద్యార్థుల తరగతి గదుల్లోకి వెళ్లి స్వయంగా వారు వేస్తున్న డ్రాయింగ్ దృశ్యాలను తిలకించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ 2 రెండవ తరగతి నుండి 9 వ తరగతి విద్యార్థులను రెండు విభాగాలుగా విభజించి జూనియర్స్, సీనియర్ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఎవరి కి వారు వారి సొంత ఆలోచనలతో దృశ్యాలు గీయడం అద్భుతంగా ఉందన్నారు. జూనియర్ విద్యార్థులు మా గ్రామం దృశ్యం, సీనియర్ విద్యార్థులు మా ఓట మా భవిష్యత్తు అంశాలపై అందర్నీ ఆకర్షించే విధంగా ఆలోచించే విధంగా దృశ్యాలు ఉన్నాయని తెలిపారు. మంచి దృశ్యాలను ఎంపిక చేసేందుకు డ్రాయింగ్ ఉపాధ్యాయుల సహకారం తీసుకొని ఎంపిక చేసి బాలల దినోత్సవం నవంబర్ 14వ తేదీన మొదటి రెండవ మూడవ బహుమతులు అందిస్తామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు మా పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల స్కిల్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. దాదాపు 1200 మంది పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మమతా మాట్లాడుతూ జూనియర్ విభాగంలో 800 మంది విద్యార్థులు సీనియర్ విభాగంలో 500 మంది విద్యార్థులు పాల్గొన్నట్టు తెలిపారు. ఉత్తమ డ్రాయింగ్ గీసి ఎంపికైన విద్యార్థులకు మొదటి బహుమతి 5000 క్యాష్ మనీ 2వ బహుమతి, 3వేలు మూడో బహుమతి 2 వేలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు

తెలుగు అనువాద శిఖరం జలజం

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత గోరటి ఎంకన్న

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలుగు సాహిత్యరంగంలో అనువాద రచయితగా పేరుగాంచిన కవి, రచయిత, విద్యావేత్త జలజం సత్యనారాయణ అని వక్తలు ప్రశంసించారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్ లో "జలజం... ఒక జ్ఞాపకం" పేరిట స్మారక సభను, కవిసమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రజా వాగ్గేయకారుడు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, శాసనమండలి సభ్యులు గోరటి ఎంకన్న మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో పలు అనువాద గ్రంథాలను రచించిన జలజం సత్యనారాయణ గొప్ప మానవతామూర్తి అని, అభ్యుదయవాది అని కొనియాడారు. అటు ఆధ్యాత్మిక, ఇటు అభ్యుదయ గ్రంథాలను రచించడం జలజం సత్యనారాయణకే చెల్లిందన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారన్నారు. సమసమాజాన్ని ఆకాంక్షించిన అసలైన మానవతావాది అని కొనియాడారు. ముఖ్యవక్తగా విచ్చేసిన ప్రముఖ పరిశోధకులు, కాలమిస్ట్ డాక్టర్ పి.భాస్కరయోగి మాట్లాడుతూ జలజం సత్యనారాయణ భారతీయ గ్రంథాలనే కాకుండా విదేశీ రచయితల గ్రంథాలను కూడా అనువాదం చేయడం గొప్ప విషయమన్నారు. వాజపాయ్ కవితలను తొలిసారిగా తెలుగులోకి శిఖరం పేరిట అనువదించినది జలజం సత్యనారాయణ ఒక్కరేనని కొనియాడారు. కబీర్ దాస్ దోహాలను కబీర్ గీతగా అనువదించడం ఎంతో సాహసమేనన్నారు. బహుముఖీన రచయితగా జలజం సత్యనారాయణ పేరుగాంచారన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ న్యాయవాది బుర్రి వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ జలజం మొదట్లో కమ్యూనిజాన్ని ఆదరించినా అనంతరం తన మార్గాన్ని మార్చుకున్నారన్నారు. ఒకవైపు అభ్యుదయ కవిత్వాన్ని, మరొకవైపు ప్రేమ కవిత్వాన్ని రాయడం జలజం కలం గొప్పదనమన్నారు. ఆత్మీయ అతిథి లుంబిని హైస్కూల్ పాఠశాల అధినేత కె.లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ జలజం సత్యనారాయణ గతించి రెండు సంవత్సరాలైనా అతని జ్ఞాపకాలు మన నుంచి పోలేదన్నారు.జలజం ఒక జీవనది అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో ఒక గొప్ప అనువాదకుడు జలజం మనమధ్యన



మాట్లాడుతున్న గోరటి వెంకన్న

లేకపోవడం జిల్లాకే తీరని లోటన్నారు. కార్యక్రమ సంయోజకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మిణుకుమిణుకుమంటున్న అనువాదరంగంలో ఒక ధృవతారలా వెలిగిన ఆణిముత్యం జలజమని కొనియాడారు. ప్రపంచభాషల కవిత్వాన్ని తెలుగులోకి అనువదించిన సృజనాత్మక రచయిత అని ప్రశంసించారు. అనంతరం "జలజం... ఒక జ్ఞాపకం" అనే అంశంపై నిర్వహించిన కవిసమ్మేళనంలో కవితలు చదివిన వారందరిని జలజం విదుషిరాయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కవులు దేవదానం, వనపట్ల సుబ్బయ్య, మద్దిలేటి, బోల యాదయ్య, లక్ష్మీనరసింహ, పులి జమున, సత్యవతి తదితరులు కవితాగానం చేశారు.

పాలకులకు రైతులపై చిత్తశుద్ధి లేదు

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవ తెలంగాణ- వీపనగండ్ల

రైతులు సాగునీరంధక పంటలు ఎండిపోతుంటే పాలకులకు రైతుల మీద చిత్తశుద్ధి లేదని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు మండల పరిధిలోని కల్వరాళ్ల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ అసెంబ్లీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా బస్టాండ్ చౌరస్తా ఏర్పాటుచేసిన సభలో మాజీమంత్రి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో భీమా, జూరాల కాలువల చివరి ఆయకట్టు రైతులకు రైతులకు సాగునీరు అందక మినుములు వేరుశనగ మినుములు, వేరుశనగ, వరి కంది మొక్కజొన్న మందల ఎకరాల ఎండిపోవడం జరుగుతుందా ఎమ్మెల్యే మంత్రి రైతులను పట్టించుకోవడం లేదన్నారు ఉమ్మడి మండల రైతులకు ఐదు సంవత్సరాల కిందట సింగోటం రిజర్వాయర్ నుండి గోపాల్ దిన్నె రిజర్వాయర్ లింకు కెనాల్ మంజూరు చేయడం జరిగిందన్నారు నేటి పాలకులు కాలువ పనులు పూర్తి చేయలేకపోయారని మండిపడ్డారు గతంలో తాను ఉన్నప్పుడు కేఎల్ఐ కాలువల ద్వారా సాగునీరు బుసిరెడ్డిపల్లి భీమ కాల్వకు మళ్లించి గోపాల్ దిన్నె రిజర్వాయర్కు నింపడం జరిగిందన్నారు. ఆ విధంగా కృషి చేయాలని నీటిపారుదల శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరించారు తన హయాంలోనే కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి చెందడం జరిగిందని పేర్కొన్నారు నిజాయితీతో ఉంటూ ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే



అభివృద్ధి సాధ్యమవుతుందని ఎన్నికల గెలిచిన వెంబడి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుంది. ఈ పథకాలను ప్రజల్లోకి చెప్పి వివరించాలన్నారు అనంతరం పలు పార్టీలకు చెందిన యువకులు నాయకులు మాజీమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండ్రోల్ క ప్పుకొని పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, వల్లభాపురం నారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి మండల అధ్యక్షురాలు సుకన్య రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్ మాజీ పానగల్ సింగల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి,, రామచందర్, చక్ర వెంకటేష్ , వెంకట రాజయ్య, అఖిల్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు

సరితా తిరుపతయ్య కృతజ్ఞతలు

పెద్దకొత్తపల్లి :కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే టికెట్ ను యాదవ కులానికి చెందిన సరిత తిరుపతయ్యను ఆదివారం కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి మండల మాదాసి, మాదారి కురువ యాదవ సంఘం నాయకులు ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచాన్ని ఇచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్టు ఇచ్చి



నందుకు ఇంత దూరం వచ్చి సంఘీభావం తెలిపినందుకు సరితా తిరుపతయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ద మల్లన్న, కొల్లాపూర్ తాలూకా మదాసి మదారి కురువ సంఘం అధ్యక్షులు శారద లోకేష్,పెద్ద కొత్తపల్లి అధ్యక్షులు దండు చంద్రయ్య,మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, తాలూకా ఉపాధ్యక్షుడు బండారు స్వామి,కోల్లే ఈశ్వర్, మల్లయ్య, బెట్టారి నాగరాజు, బెట్టరి రవీందర్, ఎక్కెలింగ స్వామి ,బైనిసైదులు, మల్లేష్,రాజేందర్,బాలపీర్‌పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కి ఎంఐఎం మద్దతు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని పారడైజ్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షుడు మున్నాభాష ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరైన మాట్లాడారు. ఎంఐఎం పార్టీ జిల్లా అధ్యక్షులు గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధినేత సీఎం కేసీఆర్ గారి నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎంఐఎం పార్టీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు తెలిపారు. ఎంఐఎం మాట టిఆర్ఎస్ పార్టీ గెలుపు బాట అన్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు ఎలాంటి మధ్యవర్తి లేకుండా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని గర్వంగా చెప్పారు. కొత్త మేనిఫెస్టోలో ఎన్నో మంచి సంక్షేమ పథకాలు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రైతు భీమా తరహాలోని ఐదు లక్షల కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే పథకం రూపొందించడం జరిగింది. 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అదే విధంగా సౌభాగ్య లక్ష్మి ధార మహిళలకు 3000 రూపాయలు, ఆరోగ్యశ్రీ ఉన్న ఐదు లక్షల రూపాయలను 15 లక్షల రూపాయలను చేసే విధంగా రైతులకు ఎకరానికి 10 వేల నుండి 12వేల రూపాయలు ఆసరా పింఛన్లు 3016 వచ్చే సంవత్సరం నుండి ఈ పథకాలన్నీ టిఆర్ఎస్ కేసీఆర్ గారి నాయకత్వంలో ప్రజల్లోకి రావడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 30 తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. కార్యక్రమంలో గద్వాల ఎన్నికల ఇన్చార్జ్ రాకేష్, ఎంఐఎం పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ -బాలానగర్

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని బాలానగర్ మండల కేంద్రంలో బస్టాండ్ కూడా ఇవ్వద్ద జాతీయ రహదారి ప్రక్కన ఆదివారం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి టిఆర్ఎస్ పార్టీ కార్యాల యాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని ఆయన అన్నారు. ఇప్పటికైనా కార్యకర్తలు చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ గెలిపించాలని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత పార్టీ కార్యకర్తలనాన్ని ఆయన అన్నారు. అభివృద్ధిని చూసి ఓటు అడగాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆయన వెంట జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్ .మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు వెంకట చారి. మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరావు హాజరయ్యారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం..

నవతెలంగాణ-ఊరుకొండ

గత నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన తమ తోటి స్నేహితునికి ఫోటో గ్రాఫర్స్ యూనియన్ సభ్యులు తమ వంతుగా రూ.15వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆదివారం మండలం మాదారం గ్రామానికి చెందిన చలపతి అనే ఫోటోగ్రాఫర్ అనారోగ్యంతో దాదాపు నెల రోజులు నిమ్స్ ఆస్పత్రిలో ఉండి వారం రోజుల క్రితం ఆస్పత్రి నుండి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకొని తోటి ఫోటో గ్రాఫర్‌లు ఖర్చుల నిమిత్తం రూ.15వేల మండల ఫోటో గ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు సిద్దు, డివిజన్ అధ్యక్షులు రవి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నరసింహ,



ఫోటో గ్రాఫర్‌లు సూరిబాబు, జాఫర్, నిరంజన్, నాగరాజు, సోహెల్, బాబాలు అందజేశారు. ఆర్థిక సాయం అందించిన ఫోటో గ్రాఫర్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరిక

కోడేరు : మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేవాడ కాలనీకి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దూ రెడ్డి రఘువరన్ రెడ్డి, రంగినేని అభిలాష్ రావు, సర్పంచ్ వెంకటస్వామి, మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, యాప చెట్టు లాలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఎస్పీని ఆదరించి గెలిపించండి

• అసెంబ్లీ కన్వీనర్ హర్ష ముదిరాజ్



తెలకపల్లి : నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బీఎస్పీకి చెందిన కొత్తపల్లి కుమార్‌ను ప్రజలు ఆదరించి గెలిపించాలని నాగర్‌కర్నూల్ అసెంబ్లీ కన్వీనర్ హర్ష ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ అసెంబ్లీ మహిళ కన్వీనర్ సృజన, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, అసెంబ్లీ ఉపాధ్యక్షులు కళ్యాణ్, మండల అధ్యక్షులు రెడ్డపాకల శివశంకర్, ప్రధాన కార్యదర్శి బాల్ నాగయ్య, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థికి మా మద్దతు

బిజినేపల్లి : యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తిమ్మాజిపేట నుండి బిజినేపల్లి మీదుగా పాలెం వరకు బైక్ ర్యాలీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచికుల్లా రాజేశ్వర్ రెడ్డికి మద్దతుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము అధ్యక్షతన తిమ్మాజిపేట, బిజినేపల్లి మండలాలలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వేలాదిమందిగా తరలిచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు హరీష్ గౌడ్, మైనార్టీ జిల్లా అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, దానం బాలరాజు, జయకృష్ణ, తిరుపతయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాళ్ల వరుణ్ కుమార్, కటిక శివ కుమార్, నాయకులు శ్రీనివాస్ బహుదూర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒక్కరు కష్టపడాలి



ఊరుకొండ : కాంగ్రెస్ గెలుపుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే పట్టం కట్టాలని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గడప గడపకు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీజేఏసీ జడ్చర్ల అసెంబ్లీ ఇన్చార్జి ఆలకుంట వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, మండల సేవాదళ్ అధ్యక్షులు పోలే గణేష్, పోలే భాస్కర్, యువ నాయకులు వంగ సంతోష్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ రఫిక్, సంగప్ప గౌడు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్, వాల్మీకి బాలస్వామి, ఆంజనేయులు, ఆకుల పరశురాములు, గోవిందు నరేష్, భగవంతు, నరేష్, మహేష్, అజీమ్, కాజా, కృష్ణయ్య, గుమ్మకొండ రామస్వామి, బాలయ్య, కర్నే బంటి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాలు అభివృద్ధి

• డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవతెలంగాణ-బల్మూరు

కాంగ్రెస్‌తోనే గ్రామాలు మళ్లీ అభివృద్ధి చెందుతాయని ఆరు గ్యారెంటీ పథకాలు అమలు జరుగుతాయని డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం రాత్రి మండల కేంద్రం బల్మూరులో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార యాత్రలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోను ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తుందని వివరించారు. ప్రజలు అధిక సంఖ్యలో కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని పార్టీలో చేరుతున్నారని వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు. ఇదే ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొన్ని గ్రామాలలో పార్టీలో చేరుతున్న వారిని తిరిగి బీఆర్ఎస్ వారు బెదిరిస్తూ భయాందోళనలకు గురి చేస్తున్నారని దానికి ఎవరు



భయపడకూడదని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప దాడులు, దౌర్జన్యాలు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిని ప్రజలు గుర్తుపెట్టుకుంటారని, ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుదలతో అందరినీ కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరిచి ఆరు గ్యారెంటీ పథకాలను వివరించాలని ఆయన కార్యకర్తలకు తెలిపారు. కార్యక్రమంలో ఖదీర్, చంద్రమౌళి, వెంకట్ రెడ్డి, వెంకటయ్య, గ్రామ యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకు కంకణబద్ధులై పని చేయాలి

• ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త కంకణబద్ధులై కాంగ్రెస్ పార్టీ గెలుపె లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ముష్టిపల్లి గ్రామానికి చెందిన 10వ వార్డ్ మెంబర్ కోమండ్ల నారాయణ, కోమండ్ల ఆంజనేయులు, కోమండ్ల బుడ్డయ్య, తోళ్ళ వెంకటయ్య, తోళ్ల పెద్ద నరసింహ, తోళ్ల చిన్న నరసింహతో పాటు పలువురు ఎంపీపీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీపీ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరితే తమకు సముచిత స్థానం లభించదని అబద్ధాలు చెప్తున్నారని, కాంగ్రెస్ పార్టీలో పెద్ద, చిన్న అనే విభేదాలు లేవని అందరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమనె భావనతో పని చేద్దామని అందరికీ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి ఎంతో అవసరమని అందరం కలసికట్టుగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దమని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వెన్నచర్ల ఎంపిటిసి రవి కుమార్, ముష్టిపల్లి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, కొత్తపేట యువ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి సాధకుడు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

• మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి

నవతెలంగాణ- తెలకపల్లి

నాగర్‌కర్నూల్ నియోజకవర్గం సంక్షేమ అభివృద్ధి సాధకుడు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అని మాజీ జెడ్పిటిసి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో, మండల కేంద్రంలో, పరిసర గ్రామాలలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సర్పంచులు, ఎంపీటీసీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా మూడవసారి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని సంక్షేమ పథకాలను కొనసాగాలంటే కెసిఆర్ ప్రభుత్వం రావాలని వారు కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డీసీసీ ప్రధాన కార్యదర్శిగా రమేష్ నాయక్

ఊరుకొండ : మండలంలోని గుండ్లగుంటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రెడ్యా తండాకు చెందిన జర్పులావత్ రమేష్ నాయక్ డీసీసీ ప్రధాన కార్యదర్శిగా, గుడిగానిపల్లి గ్రామానికి చెందిన వీరస్వామి మాదిగ డీసీసీ అధికార ప్రతినిధిగా, ఊరుకొండ పేట గ్రామానికి చెందిన అబ్దుల్ సమ్మి నాగర్‌కర్నూల్ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన



కార్యదర్శిగా నియామక పత్రాలు డీసీసీ అధ్యక్షులు డా.వంశీకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికా రంలో తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామన్నా రు. తమ నియామకానికి కృషి చేసిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు వంశీకృష్ణ, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి, జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.



కాంగ్రెస్‌లో చేరిక

వెల్దండ : మండల పరిధిలోని కొట్రగ్రామ యువకులు సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ అధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు వెంకటేష్ యాదవ్, మహేష్ యాదవ్, రాజు యాదవ్ హరిక్రిష్ణ, అల్లజీ గౌడ్, సద్దాం, కృష్ణయ్య, శేఖర్ యాదవ్, కృష్ణ యాదవ్, శేఖర్ యాదవ్, మహేందర్ యాదవ్, శివ యాదవ్, శివ, మల్లేష్ యాదవ్, జునేద్, జమీర్‌లకు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, సంజీవ్ యాదవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు నారాయణరెడ్డి సూచించారు. కార్యక్రమంలో శివ, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



తెలకపల్లి : కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారెంటీ ప్రజా ఆకర్షిత పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మండల నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, వారణాసి శ్రీనివాసులు, రాముడు, స్వామి, శేఖర్ మల్లేష్, బక్కయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ దేవత జాతరకు పెరిగిన రద్దీ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన మైసమ్మ దేవత జాతరకు ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం జరిగే నాయనోనిపల్లి మైసమ్మ జాతరకు చుట్టు పక్కల గ్రామాల నుంచే కాక హైదరాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, అచ్చంపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల నుంచే కాక ఆంధ్రాలోని నందికొట్కూర్, నంద్యాల, కర్నూల్ నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాయనోనిపల్లి మైసమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. అంతేకాక కొత్తగా కొనుక్కున్న వాహనాలకు పూజలు కూడా చేయించుకుంటారు. హుండీ ఆదాయం రూ.70వేలు, 80వేల మంది భక్తులు దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నట్టు ఆలయ ఈవో రంగారావు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
వనపర్తి
సోమవారం | నవంబర్ 06, 2023 | www.navatelangana.com

వాట్సప్‌లలో ప్రచారం నియంత్రణ చర్యలు శూన్యం

ఆత్మకూరు : రానున్న శాసనసభ ఎన్నికలలో వివిధ పార్టీల నాయకులు ప్రకటించడంతో కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు వాట్సప్‌ల లో ప్రచారం చేస్తున్నారు. గ్రామాల లో పట్టణాలను వాట్సప్ గ్రూపుల ను ఏర్పాటు చేసుకొని ప్రచా రం నిర్వహిస్తున్నారు. ఒకరికి మించి ఇంకొకరు ఎత్తుకు పైఎత్తుగా ప్రచారం చేస్తున్నారు. వాట్సాప్‌లో కొన్ని విషయాలు నియంత్రించాల్సి ఉన్న నియంత్రణ మాత్రం చర్యలు శూన్యం. ప్రచారం మానిటరింగ్ కమిటీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వాట్సాప్ మిషన్ లెర్నర్ టెక్నాలజీతో అవాంచిత పోస్టులను నియంత్రించాల్సి ఉన్న అలాంటి నియంత్రణలు జరగడం లేదు. ప్రతి పార్టీలో ఒక సోషల్ మీడియేటర్లను ఏర్పాటు చేసుకుని వాట్సప్ గ్రూపులలో షేర్ చేస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి పార్టీ సోషల్ మీడియా ఏర్పాటు చేసుకు న్నారు. సోషల్ మీడియా గ్రూప్‌లు ఏర్పాటు చేసుకోవడంతో వార్తాపత్రికలకు ఆదరణ తగ్గింది. దీంతో దినపత్రికల ప్రతిని ధులు నాయకులతో ప్రచారం కోసం నాయకులను వేడుకోవా ల్సిన స్థితి ఏర్పడింది. గతంలో ప్రతి పత్రిక ప్రతినిధులను ప్రత్యేకంగా నాయకులు ఆహ్వానించి ప్రతి విషయం, కార్యక్ర మాలు తెలియపరుస్తూ ఆదరించే వారు. ప్రస్తుతం ఆదరణ తగ్గినది. వాట్సప్ గ్రూపులలో విచ్చలవిడిగా ప్రచారాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



నూతన కమిటీని ఎన్నిక

మదనాపురం : మున్సిపల్ వర్కర్స్‌తో పాటు ఎంప్లాయిస్ మండల కమిటీని ఆదివారం యూనియన్ సభ్యులు ఎన్నుకు న్నారు. కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షులు నిక్సన్ అధ్యర్యంలో కమిటీ సభ్యులందరూ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. సమస్యల సాధన కోసం, వర్కర్ల అభి వృద్ధి కోసం సమిష్టిగా ఉండి ముందుకు సాగాలని అభిప్రాయప డ్డారు. అనంతరం అధ్యక్షులుగా ఆనంద్ రాజ్, ఉపాధ్యక్షులుగా జనార్ధన్ రెడ్డి, కార్యదర్శి రమేష్ బాబు, సహాయ కార్యదర్శి శిరీష, కోశాధికారి శ్యామ్ సుందర్, సలహాదారులు కృపయ్య, శ్రీనివాసు లు, మక్బుల్, అహ్మద్, సత్యరెడ్డి, సభ్యులుగా కొండన్న, శిలమ్మ, మనెమ్మను ఏకగ్రీవంగా ఎంపికైనట్లు వారు తెలిపారు.

కాంగ్రెస్‌లో పాతపల్లి గ్రామ సర్పంచ్ చేరిక



పెబ్బేరు : మండల పరిధిలోని పాతపల్లి గ్రామ సర్పంచ్ రవీం దర్ నాయుడుతో పాటు 300మంది బీఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తిలో కాంగ్రెస్ గెలుప కోసం ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు. తెలం గాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను తెలంగాణలో అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

రేవల్లి : వనపర్తి నియోజకవర్గంలోని రేవల్లి మండలం నుంచి ఆదివారం పెద్ద ఎత్తున బీజేపీ పార్టీని వీడి మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు, నాగపూర్ కాంగ్రెస్ సీనియర్ నేత ఎండి.సు ల్తాన్, నాగం ప్రతాప్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు దొడ్డి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ రెడ్డి సమక్షంలో లోడే శ్రీశైలం, 70మంది కార్యకర్తలకు మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, డి.కిరణ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ రాములు, చెన్నకేశవులు పాల్గొన్నారు. కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలు బాలస్వామి, జంగమ్మ, సత్యం, రాములు, శ్రీశైలం, బాలస్వామి, ఎల్లమ్మ, పర్వతాలు, శివయ్య, దొడ్డి మల్లయ్య, మల్లయ్య, శేఖర్ బి.మల్లేష్, నిరంజన్ మంగలి, మహేష్, దొడ్డి నిరంజన్, కిల్లె నిరంజన్, కిల్లె పెద్ద నిరంజన్, రమేష్, దొడ్డి శివ, ఒగ్గు మహేష్, భగవంతు, చంటి, మధుకర్ రెడ్డి, మాధవరెడ్డి, దొడ్డి బాబు, దొడ్డి కర్ర మల్లయ్య దొడ్డి ఎల్లమ్మ, బోయిని నాగరాజు, లోడే మల్లేష్, సైదమ్మ, అలివేలు, కుమ్మరి వెంకటస్వామి, ఆలీ సుభాన్, చంద్రమోహన్, చాకలి పర్వతమ్మ, రాంబాబు, రాముడు, రాఘవేంద్ర, తుమ్మల మల్లయ్య, పాలెం వెంకటయ్య, కిల్లి రాము, నరేష్, జక్కు పాపయ్య, జక్కు లీలమ్మ, దొడ్డి చెన్నయ్య, మంగలి శివ, దొడ్డి చెన్నకేశవులు, దొడ్డి మల్లేష్, వెంకటమ్మ, మిద్దె రాములు, అంజలు, పర్వతాలు, మిద్ది ఆంజనేయులు కాంగ్రెస్‌లో చేరారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత మండల కేంద్రాలలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఆత్మకూరులోని 10వ వార్డులో కౌన్సిలర్ తబ్బుమ్ మోసిన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అమరచింత మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు గోపాల్ యాదవ్, రమేష్, సమీర్, అన్వర్ పాష, అస్లాం, మున్సిపల్ చైర్మన్ నాగభూషణం గౌడ్, పట్టణ అధ్యక్షులు నర్సింహులు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రాజేందర్ సింగ్, రాజ్ కుమార్, రఫీ, ఏపీ రాజేందర్ ,రాములు, రాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలి

మూడు గ్రామాల ప్రజలపై పెట్టిన కేసులు కొట్టివేయాలి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి అఖిల భారత కన్వీనర్ బండారి లక్ష్మయ్య, కేఎన్‌పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.లక్ష్మయ్య, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఎర్ర మోహనకృష్ణ, వనపర్తి జిల్లా కన్వీనర్ ఈ.గోవిందు, ఎస్సీ, ఎస్టీ మెంబర్స్ గంధం నాగరాజు, సుబ్బయ్య యాదవ్ వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఇథనాల కంపెనీ రద్దుచేసి, మూడు గ్రామాల ప్రజలపై పెట్టిన కేసులను ఎత్తివేసి విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నారాయణపేట జిల్లా మరికల్ మండలం చిత్తనూరు గ్రామం దగ్గర ఏర్పాటు చేసిన ఇథనల్ కంపెనీ వల్ల గాలి, నీటి ద్వారా భూగర్భ జలాల కాలుష్యం అవుతుందని పక్కనే ఉన్న మన్నెవాగు, ఊకచెట్టు వాగు, రామన్‌పాదు డ్యాం 2 మొత్తంగా కృష్ణ నది కాలుష్య కోరల్లోకి వెళుతుందని దీని ద్వారా తీవ్రమైన ఆహార ధాన్యాల కొరత ఏర్పడుతుందని రోజుకు ఆరు లక్షల లీటర్ల విత్తనాలు ఉత్పత్తి కావడంతో 30 టన్నుల కాలుష్య పదార్థాలు విడుదల అవుతున్నాయని సాగు, తాగునీటి కోసం ఏర్పాటు చేసిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుండి అక్రమంగా నీళ్లను కేటాయించడంతో వ్యవ సాయం దండగ వచ్చిందన్నారు. ఈ కంపెనీ ప్రభావం వల్ల చుట్టుపక్కల 54గ్రామాలపై ప్రభావం పడుతుందని ఇప్ప టికే కంపెనీ పరిసర పంట పొలాలలో పనిచేసే కూలీలు ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ క్రమంలో ఆ కంపెనీ వెదజల్లే విషా రసాయనాలను ట్యాంకర్లలో నింపి కంపెనీ పరిసర గ్రామాల్లో రాత్రి సమయంలో రోడ్డు పై వెదజల్లుతున్నారని దీనిని పసికట్టిన ఆరు గ్రామాల ప్రజలు గత నెల 22న ఆ ట్యాంకర్‌ను ఆపి ఉన్నతాధికా రులు దృష్టికి తీసుకెళ్లారని దీనిపై ఎవరు స్పందించకపోవ డంతో శాంతియుతంగా నిరసనలు తెలిపామన్నారు. దీనికి మరికల్ ఎమ్మార్వో ప్రజలతో చర్చిస్తున్న మాపై నారాయణ పేట డీఎస్పీతో లాఠీచార్జికి ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సంఘటనలో అనేకమంది ప్రజలకు గాయాల అయ్యా



యన్నారు. ఈ విషయంపై చిత్తనూరు ఎక్స్‌పూర్ జిన్నారం కన్యనూర్ గ్రామాలకు చెందిన వందమందికి పైగా అక్రమ కేసులు బనాయించి జైల్లో నిర్బంధించారన్నారు. ఈక్రమం లో బండారి లక్ష్మయ్య, డి.చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకొని ఒక రోజంతా ఎవరికి చూపించకుండా రిమాండ్లో ఉంచి చిత్రహింసల గురిచేసి మరుసటి రోజు రాత్రికి రిమాండ్‌లో ఉన్నట్లు చూపించారని వారు తెలిపారు. కాబట్టి ఈ సంఘటనకు సూత్రధారులు, పాత్రధారులు కంపెనీ యజమానులు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, కాంగ్రెస్ కిచెన్నరెడ్డి లక్ష్మారెడ్డిలను శిక్షించాలని వారు కోరారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవ తెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని తొమ్మిదవ వార్డులోని భగీరథ కాలనీ నుండి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జిల్లెల చిన్నారెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీకి ఒకసారి అవకాశం ఇవ్వాలని, బీఆర్ఎస్ చేసినటువంటి అన్యాయాలకు, అక్రమాలకు తగిన గుణ పాఠం చెబుతామన్నారు. ఈసారి కాంగ్రెస్ రాష్ట్రంలో కేంద్రంలో వస్తుందని నియోజకవర్గ ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మాజీ ఉపసర్పంచ్ జనార్దన్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బావ భాస్కర్, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వెంకటేష్, ఓబీసీ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, ఎల్లయ్య, వెంకటేశ్వర రెడ్డి, నాగరాజు, అబ్దుల్లా, గంధం చిట్టెమ్మ, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో నాలుగో వార్డు నందు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి నీ బలపరుస్తూ,చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు .ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి కల్లు గీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ , విష్ణువర్ధన్ రెడ్డి,మరచింత మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఎస్సీ సెల్ నాయకులు ప్రకాశం, ఎస్టీ సెల్ నాయకులు నాగు నాయక్, యువజన సంఘం నాయకులు శ్యాం కుమార్, బిసి సెల్ నాయకులు విష్ణు ,తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో.. ఆత్మకూరు పట్టణంలో 10వ వార్డుకు చెందిన పలువురు కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది



.ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రహీమతుల్లా పాల్గొన్నారు.



మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీఎంఆర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఆదివారం మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.బీఆర్ఎస్ పాలనపై ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. పథకాల పేర్లు చెప్పు అమలు చేయకుండా రాష్ట్రాన్ని అప్పులలోకి కేసీఆర్ లాగారన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలకు అత్యంత ఆప్తులుగా ఉన్న మధుసూదన్ రెడ్డిని అభివృద్ధి కోసం గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాజా మైనద్దీన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెట్ల సాయిలు, గ్రామ అధ్యక్షులు చింతకుంట శేఖర్, మాజీ డైరెక్టర్ నాగరాజు, ఖాజా భాయి, డీలర్ లక్ష్మయ్య, రవి రెడ్డి, రాములు, విజయ్, ఖాజారామ్, ఆంజనేయులు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

నేడు ప్రజా ఆశీర్వాద సభ

మదనాపురం : దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం లో సోమవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మండలంలోని ప్రజలందరూ తరలి రావాలని జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ తెలిపారు. సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజ రవుతారన్నారు. ఈ సభకు ప్రజాప్రతిని ధులు, నాయ కులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు.



11న మాదిగల విశ్వరూప మహాసభ

వనపర్తి రూరల్ : ఈనెల 11న హైదరాబాద్ నందు కల పెరేడ్ గ్రౌండ్లో విశ్వరూప మహాసభకు మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎంఈఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కేశవులు కోరారు. పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లె గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. వనపర్తి జిల్లాకు విచ్చేసిన బంగారు శృతిని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆమెను కలిసి ఈనెల 11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు ఆహ్వానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ పోస్ట్‌మాస్టర్ గంధం గట్టయ్య, కొమ్ము చెన్నకేశవులు, వెంకటస్వామి, మిద్దె రవి, గట్టు స్వామి పాల్గొన్నారు.



ఆత్మకూరు : మండల పరిధిలోని గ్రామాలలో ఆది వారం మండల ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో మూల మల్ల, జూరాల, రేచింతల, వీరరాఘవపురం గ్రామాలలో ఈనెల 11న హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అజ్జ పాగలక్ష్మణ్, ఆత్మకూర్ మండల అధ్యక్షులు దండు శ్రీనివాసులు, నాయకులు జానకి రాములు, బొర్రెల్లి రాము, దండు రవి, తదితరులు పాల్గొన్నారు.

7న ఉచిత కంటి వైద్య శిబిరం

ఆత్మకూరు : ఆత్మకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఈనెల 7న మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తిప్ప డంపల్లి వైద్యాధికారి డాక్టర్ శరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలకు నిర్వహించ బడునని ఇట్టి శిబిరంలో 50ఏండ్లు పైబడి, చూపు మందగించిన వారు పాల్గొనవచ్చున్నారు. ఈ శిబిరానికి వచ్చేవారు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ కార్డు తీసుకొని రావాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఆత్మకూరు, అమరచింత మండలాల ప్రజల వినియోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

మతోన్మాదులను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్



పానగల్ : మతోన్మాదులను ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ , సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ పిలుపునిచ్చారు. దేశం, రాష్ట్రంలో బీజేపీ మత రాజకీయాలు చేస్తూ కులాలు, మతాల మధ్య వైశ్యామ్యాలు పెంచి ప్రజలను భయభ్రాంతులను గురిచేస్తుందని, దీనిని కమ్యూనిస్టులతో పాటు ప్రజాతంత్ర, లౌకికవాదులు వ్యతిరేకించాలని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ , సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం రేమద్దుల గ్రామ పరిధిలోని తెలుగు కొండలయ్య తోటలో సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు సానుభూతిపరుల సభ నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించక పోగా సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని అనేక రకాల వాగ్దానాలు చేసి అమలు చేయలేదన్నారు. ఒకవైపు ప్రజాధనాన్ని లూటీ చేస్తూ మరోవైపు మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశాన్ని అల్ల కొల్లాలు చేయటం ఆ పార్టీకి నిత్య కృత్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఆప్యాయంగా కలిసి ఉంటున్న వారి మధ్య చిచ్చు పెట్టి మణిపూర్ మారణకాండ కు కారణమైందని ఎద్దేవాచేశారు. అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర పాలకులు అనుసరిస్తున్న విధానాలు కూడా అదేవిధంగా ఉన్నాయని ఆరోపించారు. ప్రజలు గమనించి ప్రజల ప్రగతి, సమగ్ర అభివృద్ధికి పాటుపడే వ్యక్తులను ఆదరించాలని సూచించారు. రేమద్దులలో ఆటపాటలతో బయలుదేరి సభా ప్రాంగణంలో పెద్ద ఎత్తున నృత్యాలు, కోలాటాలు కమ్యూనిస్టు గీతాలాపనలు చేశారు. ఈ సభకు ఎం. వెంకటయ్య అధ్యక్షత వహించగా మండల కార్యదర్శి జి. దేవేందర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బాల్రెడ్డి, జిల్లా నాయకులు ఎం వేణుగోపాల్ ,మండల నాయకులు జి వెంకటయ్య, జి.భగత్ ,నీలం ఆంజనేయులు, మహిళా సంఘం నాయకురాలు సాయి లీల, గ్రామ నాయకులు మల్లేష్ ,ఎండీ ఖాజా కె వెంకటయ్య, వీ. భాస్కర్, ఆర్. నిరంజన్ , భాస్కర్ గౌడ్ , బాల్ రెడ్డి ,గుంటీ పద్మ, కే చిట్టెమ్మ,మహిళలు,యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సు

నారాయణపేటటౌన్ : న్యాయ సేవాధికార ఆదేశాలకు నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో సంగం బండ, నేరేడుగమ్, వర్కూర్, ఉజ్జెల్లి, గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ ఉమర్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగం, న్యాయం అందరికీ అందాలని న్యాయపరమైన చట్టాలు, రైతు చట్టాలు విద్యార్థుల భవిషత్, వారి ఎదుగుదలపై వివరించారు. జిల్లా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది లక్ష్మిపతి గౌడ్ మాట్లాడుతూ భారత న్యాయ వ్యవస్థ, రాజ్యాంగం న్యాయం అందరికీ అందాలనే ఉద్దేశంతో డిఫెన్స్ కౌన్సిల్ వ్యవస్థ వచ్చిందని అన్నారు. ఈ వ్యవస్థ ద్వారా పేదలైన ప్రతి ఒక్కరూ న్యాయం పొందవచ్చని తెలిపారు. డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది దత్తాత్రేయ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల చట్టం, ఆర్ ఓ ఆర్ చట్టం, రైతు చట్టాలు, కౌలుదారి చట్టంపై మాట్లాడారు. రైతులు ముఖ్యంగా తమ ఆదాయ వనరుల పెంపుదల కోసం కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం లాంటివి చేపట్టాలని అన్నారు. విత్తనాల చట్టం మరియు రూల్స్ రైతులకోసం ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వాలు రైతుల సాగుబడి ఖర్చుల కోసం రైతు బంధు కిసాన్ సమ్మనియోజన పథకాలు ఉన్నాయని, కనీసం మద్దతులాంటివి ఉన్నాయని వాటిని వినియోగించుకుని రైతులు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నకిలీ విత్తనాలు, మందులు, రసీదులు, సాగు చేసే విధానం, రైతు బందు, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్, రైతు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది నాగేశ్వరి మాట్లాడుతూ ఆన్లైన్ మోసాలు, సైబర్ చట్టంపై వివ రించారు. హజమ్మ మాట్లాడుతూ ఈ శ్రమ్, లేబర్ ఇన్సూరెన్స్ ,చిన్న పిల్లల వివాహం నేరం అని అన్నారు. బాలరాజు మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే ఎలక్ట్రిక్ పరికరాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, న్యాయవాదులు సూర్య ప్రకాష్, సురేందర్,అగ్రికల్చర్ ఆఫీసర్ జాన్ సుధాకర్, పారాలీగల్ వాలంటీర్స్ ,నారాయణ, సుకన్య రజిని, సౌభాగ్యమ్మ, శారదా, పలుగ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి : కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కల్వకుర్తి మండలంలోని పంజుగుల, ముకురాల గ్రామాలలో ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు నారాయణరెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికార పార్టీకి చెందిన పోలూరు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నిరుపేద మహిళలకు ప్రతినెల రూ.2500 ఇస్తామని అన్నారు. సిలిండర్ రూ.500 ఇస్తామని, రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు.అధికార పార్టీ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ ..

తిమ్మాజిపేట : యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బైక్‌ర్యాలీని నాగర్కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుల్ల రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. పలుగ్రామాల నుంచి మండల కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు , యువ కులు, అభిమానులు బైకులపై చేరుకున్నారు. కూచుకుల్ల రాజేష్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు అండగా ఉంటానని ఆశీర్వదించాలని కోరుతూ అభివాదం చేస్తూ బైకు ర్యాలీలో పాల్గొని పాలెం బయలుదేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దానం బాలరాజ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి పిసిసి సభ్యులు మల్లయ్యగౌడ్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహుదూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉస్మాన్ రావుఫ్ దేవస్వామి హర్షవర్ధన్ రెడ్డి చిలుక భాస్కర్ రెడ్డి చిలుక ఎల్లారెడ్డి దామోదర్ రెడ్డి వివేక్ రెడ్డి ముబారక్ తిరుపతిరెడ్డి లక్ష్మయ్య సహదేవ్ వరుణ్ ఉన్నారు.



కార్మికుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ



జోగులాంబ గద్వాల : కార్మికుల సమస్యలను మేనిఫెస్టోలో పొందుపర్చాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ పేర్కొన్నారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద ఏ వెంకటస్వామి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సందడి మొదలైందని, కానీ ఏ పార్టీ కూడా కార్మికుల సమస్యల పైన మేనిఫెస్టో విడుదల చేయలే దన్నారు. రాష్ట్రంలో దాదాపు కోటిన్నర దాకా వివి ధ రకాల ఉద్యోగ , కార్మికులు ఉన్నారన్నారు. ప్రభు త్వాలు అధికారంలోకి రావాలన్న.. ప్రభుత్వానికి సంపద చేకూర్చాలని కార్మిక వర్గాలేనని, వారి సమస్యలను విస్మరించడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికే జోగులాంబ గద్వాల జిల్లాలో లక్షకు పైగా కార్మికులు ఉన్నారన్నారు. వీరికి పని గంటలు, కనీస వేతనాలు, సమగ్ర చట్టాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.వెట్టి చాకిరీ చేస్తూ జీవనం కొనసా గిస్తున్నారని, వీరి సమస్యలపై రాజకీయ పార్టీల అభ్యర్థులు మాట్లాడాలని అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లోని వివిధ కేటగిరీలుగా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్,క్యాజువల్ డైలీ వెజ్‌గా విధులు నిర్వహిస్తున్నారన్నారు. సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని, మెడికల్ అండ్ హెల్త్ లో పని చేస్తున్న ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్స్ ,104 ,108 వివిధ కేటగిరీల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా మేనిఫెస్టోలో పొందు పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రంగారావు, ఆటో నరసింహ వెంకటేశ్వర్లు, ఉప్పేరు నరసింహ, ఘట్టన ,లక్ష్మన్న , బీ నరసింహ, పీటర్, కొత్తపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అన్నీ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై .. గులాబీ గూటికి.. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు



గట్టు : అన్నీ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మిట్టదొడ్డి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఉరుకుందు, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి తాయన్న, ఉప సర్పంచ్ వీరేష్, జి వెంకట్ రెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు, నరసింహారెడ్డి సీడ్ ఆర్గనైజర్, ఊర బై తిమ్మప్ప సాకలి నరసింహులు , లింగన్న ,బండి రంగస్వామి , కుమ్మరి బడాసాబ్ , రామచంద్రారెడ్డి , కంపారి నర్సిరెడ్డి , జిత్తు కృష్ణారెడ్డి , నల్లారెడ్డి నరసింహారెడ్డి చింతల భీమేష్ బంగి నరసింహులు చాప్రస్ విష్ణు, గుడిసె నరసింహులు నగేష్ రేపల్లె తిమప్ప హనుమంతు బైనీ ఉరుకుందు కుమ్మరి వీరేంద్ర వీరితో పాటు మరో 200 మంది ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ముచ్చోనిపల్లి గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి మోహన్ రెడ్డి హనుమంత్ రెడ్డి నాగిరెడ్డి తెలుగు కిస్టన్నలతో పాటు మరో 50 మంది చేరారు. వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బీఆర్ఎస్ నూతన మేనిఫెస్టోలో రైతులు, మహిళలు, బడుగు,బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ రైతుబంధు రూ.12000లు, ఆసరా పింఛన్ ఈ 3000లకు పెంచుతూ ప్రతి ఏటా రూ. 500లు పెంచుతూ రూ. 5000ల వరకు పెంచనున్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ రూ.400 రూపాయలకు అందించనున్నట్లు పేర్కొన్నారు. తెల్ల రేషన్ కార్డున్న 93 లక్షల కుటుంబాలకు ఆరోగ్య బీమా , మృతిచెందిన కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్‌ని తెలిపారు. నవంబర్ 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కేసీఆర్‌ని తనను మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . నవంబరు 6న నిర్వహిస్తున్న సీఎం కెసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ , ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ బాసు శ్యామల, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్, గట్ట మండలం అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, సర్పంచ్ షేక్షీక్, వివిధ గ్రా మాల సర్పంచులు, ఎంపీటీసీ , సింగిల్ విండో డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్‌నాయకులు రామాంజ నేయులు , గద్వాల తిమ్మప్ప, రాము, శివరాం రెడ్డి, వెంక టన్న గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి, ముని చంద్ర గౌడ్, వీరేష్ , రాజు గౌడ్, వినోద్, గట్టు మండల యూత్ అధ్యక్షుడు సం తోష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.